ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

# తెలుగులో ఆర్థికవాద సాహిత్యం

డా. తన్నీరు సురేశ్,
సహాయ ఆచార్యులు తెలుగు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేట.
చరవాణి:8790569436
E-mail: sureshphd2007@gmail.com

**స్థూల పరిచయం**: తెలుగు భాషా,సాహిత్యాలకు సంబంధించి ఒక కొత్త ఆలోచన మీతో పంచుకోవడానికి సంతోష పడుతున్నాను.. గతంలో మా విద్యార్థుల చేత ఇలాగే ఒక కొత్త అంశం పరిచయం చేయడానికి ప్రయత్నం చేశాను. తెలుగు విషయంలో వ్యవహార, సాహిత్య, పరిపాలనా, భోధనా, సాంకేతిక భాషగా తెలుగు అనే అంశాలకు అదనంగా '**మార్కెట్ భాషగా తెలుగు**' అనే నూతన దృక్కోణం ఆవిష్కరించి సఫలం కాగలిగాము. అప్పుడు తెలుగుబాష పట్ల మేలు చేయాలనే సత్సంకల్పం గల న్యాయవేత్తలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి అందజేసి పిల్లలను ప్రోత్సహించారు. ఇప్పుడు కూడా అదే మార్గంలో మరో కొత్త ఆలోచనగా ఈ '**ఆర్థికవాద సాహిత్యం**' మీ ముదుకు తీసుకు వస్తున్నాను.నిజానికి ఇది కూడా మార్కెట్ భాషగా తెలుగు విభాగంకే చెందుతుంది కానీ ఇప్పుడు దానిని ఇక్కడ చర్చ చేయలేము. ఇక ప్రస్తుత ప్రతిపాదనలో సత్యాసత్యాలు తేల్చడం, అంగీకర అనంగీకారాలు తెలపడం మీరే చేయాలి.

**కీలకంశాలు:** తెలుగు పరిశోధన- పరిశోధన తీరుతెర్నులు - పరిశోధన పద్ధతులు.

**పరిశోధానా ఆవశ్యకత:** "ధనం మూలం ఇదం జగత్" అనే సూక్తిని మనం వింటాము. మనిషి పుట్టక ముందు నుంచి (గర్భస్థ శిశురక్షణ) మనిషి చనిపోయిన తరువాత కూడా) (అంతిమ సంస్కారం. కర్మకాండలు) దాకా మనిషి జీవితంతో ముడిపడిన తప్పనిసరి ఒక భౌతిక వనరు ధనం. ఇది ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా దానితో కలిసి జీవించడం మాత్రం తప్పదు.(శుద్ధ సన్యాసదీక్షలో ఉన్న మహానుభావులకు మినహాయింపు). మనిషి జీవితాన్ని. మానవ సంబంధాలను అత్యంత ఎక్కువగా ప్రభావం చేయగల ఈ ధనం గురించి సాహిత్యం ఏం చెప్పింది, అసలు డబ్బు గురించి చెప్పే సాహిత్యం ఉందా? డబ్బు గురించి చెప్పేది సాహిత్యం అవుతుందా? అనేవి ఇప్పుడు అవసరం. సమాజ శ్రేయస్సు కోరే సాహితీవేత్తలు, పరిశోధకులు ఆలోచించవలసిన అవసరం ఉంది.

**పరిశోధనా అంశం:** ప్రస్తుతం నేను పరిచయం చేస్తున్న అంశం **"తెలుగులో ఆర్థికవాద సాహిత్యం"** నిజానికి ప్రస్తుతం ఉన్న దశను బట్టి దీనిని నిజానికి "ఆర్థిక విజ్ఞాన సాహిత్యం" అనాలి. మరి కొన్నాళ్ళ అభివృద్ధి తరువాత ఆర్థికవాద సాహిత్యం అనవచ్చు. నేను కాస్త ముందే అంటున్నా అంతే.

**పరిశోధనాసమస్య మూలం:** పరిశోధనా సమస్య గురించి మాట్లాడటం అనేది కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవడం ద్వారా చేద్దాం.

**అసలు ఇధి సాహిత్యం ఎలా అవుతుంది?**: సాహిత్యం అంటే హితంతో కూడినది అని అర్థం. హితం అంటే మంచి. మంచిని చెప్పేది ఏదైనా సాహిత్యమే. సాహిత్యం ఏ రూపంలో అయినా ఉండవచ్చు పద్యం,కవిత్వం,పాట, కథ, నవల,స్వీయచరిత్ర, జీవితచరిత్ర, నాటకం, సినిమా, వ్యాసం, ఉపన్యాసం

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

మొదలైనవి. రూపంకన్నా, ఆనందంకన్నా అది అందించే మంచి ముఖ్యం. విషాదకావ్యం చదివినా అందులో మంచే ఉంటుంది.

**ఇలాంటివి విజ్ఞానం అవుతాయా? సాహిత్యం అవుతాయా?:** విజ్ఞానం అనేది అందరికీ సమాన సందేశాలు ఇస్తుంది. ఉదాహరణకు "భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉంటుంది." దీనిని ఎవరు తెలుసుకున్న దాని ఫలిత సందేశం ఒక్కటే. పైకి ఎగరవేసిన వస్తువు క్రింద పడుతుంది. అలాగే ఆర్థికపరమైన విషయాలలో కేవలం లెక్కలు మాత్రమే అందరికీ ఒకేలా ఉంటాయి. అయితే ఆర్థిక పరమైన తత్వం మాత్రం వేరు వేరు ఉదాహరణకు పెట్టుబడి పై లాభం, నష్టం అనే రెండు విషయాలను మాత్రమే ఆర్థిక విజ్ఞానం పరిచయం చేస్తుంది. ఆర్థిక సాహిత్యం మాత్రం అందుకు భిన్నంగా పెట్టుబడి, లాభం, నష్టంలకు జీవిత అనుభవాలను మేళవిస్తాయి. సృజన దాని ప్రయాణం గాని గమ్యం గాని ఫలితం అనే అంశాలను ఒక తత్వం లాగా మనసులోకి ఎక్కిస్తుంది ఇది తేడా.

ఆర్థికవాదాన్ని స్థాపించేకన్నా ముందు సాహిత్యంలో వచ్చిన వివిధ ధోరణులు/వాదాలు ఒకసారి పరిశీలించడం అవసరం. అభ్యుదయ ధోరణి/వాదం విప్లవ ధోరణి/ వాదం దళితవాదం, స్త్రీవాదం, ప్రాంతీయవాదం,మైనార్టీవాదం, బి.సి.వాదం, వీటిని గమనిస్తే ఆయా ధోరణులు, వాదాలు ఒక పరమ ప్రయోజనం ఆశిస్తూ వచ్చాయి. ఆ ఆశయం ఆయా ఆధిపత్యవర్గాల నుంచి పీడితులకు విముక్తిస్థితి కోసం తపన,ప్రయత్నం, పోరాటం. దాని కోసమే ఆ సాహిత్యం వ్యాప్తం అయింది. అలాగే ఆర్థిక వాద సాహిత్యంలో కూడా ఒక స్థితి సాధించడం కోసమే తపన ప్రయత్నం పోరాటం ఉంటాయి.

**పరిశోధనా అంశం విశ్లేషణ:** అభ్యుదయ మొదలు ఆయా వాదాలు వచ్చినందుకు సమాజ గమనం కారణం. ఆర్థికవాదం రావడానికి కూడా సమాజ గమనం కారణం అది ఎలాగో చూద్దాం
**సమాజ గమనం:** సమాజం ఇలా పరిణమించిది పట్టిక చూడండి.

| **పరిణామదశ సంఖ్య** | **మొదటివర్గం** | **రెండవవర్గం** |
|---|---|---|
| 1 | రాజులు<br>(పన్ను వసూలు దారులు) | ప్రజలు<br>(పన్ను చెల్లింపు దారులు.) |
| 2 | నియంతలు | బానిసలు |
| 3 | భూస్వాములు | కౌలుదారులు/ కూలీలు |
| 4 | పెట్టుబడిదారులు | కార్మికులు |

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

| | | |
|---|---|---|
| 5 (ఇది ప్రస్తుత దశ ) | కార్పొరేట్ లు | ఉద్యోగులు |

పై పట్టికలో మొదటివర్గం ధనం కలవారు. తక్కువ శాతంలో ఉంటారు. రెండవవర్గం శ్రమ చేసేవారు.ఎక్కువ శాతంలో ఉంటారు. సమాజం తాలూకు మూలం అంతా అక్కడే ఉంది. ఎంత ఆర్థికశాస్త్రం అభివృద్ధి చెందినా కూడా ఎక్కువశాతం కలవారిని శ్రమ నుంచి విముక్తం చేసే ప్రక్రియ జరుగదు. అదే ఆర్థికశాస్త్రం ఆర్థిక సాహిత్యంగా అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. ఎందుకంటే సాహిత్యం సమాజాన్ని చైతన్యం చేస్తుంది కాబట్టి. ఒక సిద్ధాంతం కన్నా సిద్ధాంతంతో వచ్చిన నవల ప్రభావం సమాజంపై ఎక్కువ. పైన చెప్పిన ఆయా అభ్యుదయ, దళిత, స్త్రీవాదాలలో క్రమ వారి అభివృద్ధి జరిగింది. ఇక్కడ కూడా జరుగుతుంది.పైగా ఆయా వాదాలు రెండు భిన్న వర్గాల మధ్యన సంఘర్షణ కలవి. కానీ ఆర్థికవాదం సంఘర్షణను కాదు అవగాహన స్వీయ పరివర్తనను మాత్రమే లక్షిస్తుంది. కనుక ఫలితం మంరింత సులభం.

**ఆర్థికవాద సాహిత్యం పూర్వరంగం:** నిజానికి సాహిత్యం ఎప్పుడూ కూడా మానవ శ్రేయస్సును ఆకాంక్షిస్తుంది. ఆ కోణంలో సృజనలో సంబంధిత అంశాలను మేళవిస్తుంది. ఆర్థికవిషయాలను గురించి చెప్పిన సాహిత్యంలో కౌటిల్యుని అర్థశాస్త్రం ప్రధాన గ్రంథం ఇది తెలుగులోకి కూడా అనువాదం అయింది. తెలుగులో చాలా వరకు శతక సాహిత్యం ధనం తాలూకు అంశాలను ప్రస్తావించాయి. ఇందులో ధనం ప్రధానం కాదు అని చెప్పిన శతక పద్యాలు ఉన్నాయి, ధనం కోసం ప్రయత్నం చేయమని చెప్పిన శతక పద్యాలు ఉన్నాయి. అలాగే అలాగే ముప్పాళ రంగనాయకమ్మ గారు అనువాదం చేసిన మార్క్స్ పెట్టుబడి.

సంధర్భానుసారంగా కథలలోనూ నవలలోను డబ్బు గురించి చెప్పినవి ఉన్నాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి బొండుమల్లెలు కథలో కథానాయకుడు అందులోని ఒక పాత్ర అయిన తాతకు (ముసలివారికి) ప్రభుత్వం పెన్షన్ ఏర్పాటు చేయాలి అంటాడు. ప్రస్తుతం ప్రభుత్వం దానిని ఆచరణలోకి తెచ్చింది ఆసరా పింఛన్లు. అలాగే బివిఎన్ స్వామి రాసిన ఒక కథలో పేద యువకుడు వ్యాపారం పెట్టుకోవడానికి ఆర్థిక సహాయం ఉండాలి అంటాడు. అవే ఇప్పటి బ్యాంకులు ఇస్తున్న బిజినెస్ లోన్ లు ప్రభుత్వం వారి ముద్రా లోన్ లు మొదలైనవి. అంటే ప్రత్యేకించి ఆర్థికవాదం పేరుతో సాహిత్యం దీనిని ప్రస్తావించక పోయినా ఆ అంశాలను సాహిత్యం ఎప్పటి నుంచో చెప్తూనే వస్తుంది. ప్రస్తుతం దానిని పరిచయం మాత్రమే చేసుకుంటున్నాం అంతే.

**ప్రస్తుతం తెలుగులో ఆర్థికవాద సాహిత్యం:** ప్రస్తుతానికి ఆర్థికవాదాన్ని గురించి గ్రంథాలు తెలుగులో అందుబాటులో ఉన్నవి అన్నికూడా) విశ్లేషణా వ్యాస పరంపరలు, వివరణాత్మక గ్రంథాలు అయితే ఇవన్నీ కూడా కేవలం ఆర్థిక విజ్ఞానం ఇచ్చేవి మాత్రమే కాదు వీటిల్లో ఆకర్షణీయంగా సృజన కలిపి రచించినవి కొన్ని, మరికొన్ని ఒక కథగానో లేక వనల రూపంలోనో ఒక వ్యక్తి జీవిత అనుభవాల (జీవిత చరిత్ర) రూపంలోనో ఉన్నవి ఉన్నాయి.

**ఇవి రెండు రకాలు:**

1. తెలుగులోకి ఇతర భాషల నుంచి అనువాదం రూపంలో వచ్చినవి
2. తెలుగులోనే సొంతంగా రాయబడినవి

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

**ముఖ్య మైన గ్రంథాలు**: 1. రిచ్ డాడ్ పూర్ డాడ్- రాబర్ట్ కియోసాకి (అనువాదం: ఆర్. శాంతాసుందరి) (ISBN978-81-8322-119-1)

2. విచిత్ర ధన తీర్థయాత్ర - మెహ్రాబ్ ఇరానీ (అనువాదం: వేమూరి రామాంజనీ కుమారి)

3.అత్యుత్తమమైన కానుక, జిమ్ స్తోవెల్ (అనువాదం:ఆర్. శాంతా సుందరి) (ISBN978-81-8322-333-1)

4. ప్రపంచంలో గొప్ప విక్రయ దారుడు- ఒగ్ మాండినో (అనువాదం:మద్దూరి రాజ్యశ్రీ) (ISBN978-81-8495-411-1)

5. క్యాపికాట్ మార్కెటింగ్- బర్క్ హెజెస్ (అనువాదం: పి. సత్యవతి) (ISBN 978-81-8274-694-7)

6. ఆలోచించండి ఐశ్వర్యవంతులు కండి, నెపోలియన్ హిల్ అనువాదం: పి. గీత ISBN 978-81-8322-285-3)

7. మనీపర్సు 1.2.3.సంపుటాలు- డా. వంగా రాజేంద్ర ప్రసాద్

8. మనీ మూలసూత్రాలు - మనీగురు రాజశేఖర్ (ISBN978-93-88435-33-8)

9. ఐ లవ్ మనీ - సురేశ్ పద్మనాభన్

ఇంకా ఇలాంటివి చాలా చాలా ఉన్నాయి కానీ మనకు సాహిత్యం స్థాయిలో తత్వాన్ని ప్రతిపాదించేవి మాత్రం తక్కువ.

**ఆర్థిక వాద సాహిత్యం ఏమి చెబుతుంది?:** ఆర్థికవాద సాహిత్యం యొక్క ప్రధాన ఆశయం పేదరికం నుంచి విముక్తి. ఇందులోని వస్తువు ధనం తాలూకు విజ్ఞానం నేర్చుకోవడం, అమలు పరచడం ఉదాహరణకు ఆదాయం. పొదుపు, పెట్టుబడి,. ఉద్యోగం, స్వయం ఉపాధి, నైపుణ్యాలు, వ్యాపారం, లాభం అధిక లాభం,నష్ట నివారణ,సంపదసృష్టి,సంపద మారకం, భీమారక్షణలు, పన్నులు, స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్, పేటెంట్ హక్కులు రాయల్టీ, వారసత్వం మొదలైనవి. అయితే ఇవన్నీ కూడా ఆర్థికశాస్త్రం మాత్రం కాదు సృజన కలిగిన ఆర్థిక తత్వం. మానవ జీవన సంవేదనలను జోడించి వాటిని మరింత ఆహ్లాదమానం చేసే పోషకాలు ఇచ్చేవి. అయితే ఇక్కడ మనం ఒకటి గమనించాలి ఇవన్నీ కూడా కేవలం సృజన కోణంలో చెప్పినవి మాత్రమే సాహిత్యం అవుతాయి నేను ప్రస్తావించేది కూడా అవే.ఆయా రచయితలను బట్టి చెప్పే అంశాలు మారుతాయి. చెప్పే ప్రక్రియ కూడా మారుతుంది కొందరు వ్యాసాల రూపంలో చెప్తే ఇంకొందరు నవలలు రాశారు ఇంకొందరు జీవిత చరిత్ర లాగా రాశారు. కొందరు కేవలం రాయడం మాత్రమే కాకుండా శిక్షణలు, కార్యశాలలు కూడా నిర్వహిస్తారు.

**ఆర్థికవాద సాహిత్యం ప్రభావం :** ఆర్థికవాద సాహిత్యం సమాజం మీద తీవ్రమైన ప్రభావం వేసింది. ముఖ్యంగా రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తకం ద్వారా రాబర్ట్ కోయోసాకి చెప్పిన జీవిత అనుభవాలు., అంశాలు అంతవరకు పరిచయం కానీ అంశాలను వెలుగులోకి తెచ్చింది. పేదవారు పేదవారుగానే ఉండటానికి ధనవంతులు మరింత ధనవంతులుగా మారడానికి గల కారణాలు సహేతుకంగా చెప్పింది. ఇంత బలమైన విషయాలు చెప్పింది కనుకే విభిన్న బాషలలో మిలియన్ లకు పైగా ప్రతులు అమ్ముడు అయ్యాయి. ఒక సంచలనం సృష్టించిన ఈ పుస్తకం తెలుగులోకి వచ్చి ప్రఖ్యాతం అవుతున్నా, అధికశాతం ప్రజాసమూహం దానిని అదరిస్తున్నా కూడా సాహిత్యం దానిని చర్చించక పోవడం తనలో ఒక భాగంగా గుర్తించక పోవడం తప్పిదం కాదా? అందుకే ఇలాంటి మిగిలిన సృజన జ్ఞాన ప్రవాహాన్ని ఒక సాహిత్య పాయగా గుర్తించి గౌరవించ వలసిన బాద్యత మనపై ఉంది. అలాగే వంగా రాజేంద్రప్రసాద్ చేపిన ఆర్థిక అంశాలు గొప్పవి. అందుకే ఆయన రాసిన మనీపర్స్ పుస్తకాన్ని భగవద్గీతతో పోలుస్తూ ముళ్ళపూడి "ఇదొక జీవద్గీత "అన్నారు. మనీ మూలసూత్రాలు రాసిన మనీగురు రాజశేఖర్ "ఎప్పుడైతే ఒక వ్యక్తి యొక్క నిర్మాణాత్మక అలవాట్లు డబ్బు సంపాదన దిశగా సహకరిస్తాయో అప్పుడు ఆటోమేటిక్ గా డబ్బు జీవితంలో ప్రవహిస్తుంది". అంటాడు (మనీ మూలసూత్రాలు పేజీ 16) ఈయన డబ్బుతత్వానికి సంబంధించిన

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

శిక్షణలు , కార్యశాలలు కూడా నడుపుతారు. ఇలా వాస్తవానికి ధనం పట్ల ఒక సానుకూల అవగాహన కలగడానికి ఈ విధమైన ఆర్థిక సాహిత్యం తోడ్పడుతుంది. శతాబ్దాలుగా తక్కువ శాతం ధనవంతుల క్రింద నలిగే అధికశాతం ప్రజలు తమతమ జీవితాలను అభివృద్ధి చేసుకునే సందేశాన్ని ఇస్తాయి. పైగా ఇందులోని సాహిత్యం పేదవారిని ధనవంతులపై తిరగబడమని లేధా వారి నుంచి యాచించి కానీ ధనం పొందడాన్ని వ్యతిరేఖిస్తుంది. అంటే ఇక్కడ ఉండే రెండు వర్గాల మధ్య పోరాటం ఉండధు. కేవలం అభివృద్ధికి సహకార మార్గాలు మాత్రమే ఉంటాయి.

**ఆర్థికవాద సాహిత్యం వ్యాప్తి:** సమాజంలో రెండు విషయాలను గురించి బహిరంగంగా మాట్లాడుకోవడం ఒక నేరంగానో, తప్పుగానో భావిస్తారు. ఒకటి సెక్స్ రెండు డబ్బు ఇవి అందరికి తమ తమ జీవితంలో అనుభవమే, అనుభవం కావలసినవే పైగా మనిషి జీవితాన్ని ప్రభావము చేసేవి. కానీ వీటి గురించి బహిరంగంగా మాట్లాడుకోవడం తప్పు అంటారు. అందుకే పార్న్ సైట్ చూడటం రహస్యంగా చేస్తారు అలాగే డబ్బు గురించి వీడియోలు ఏకాంతంగానే చూస్తారు ఎందుకంటే వాడికి సెక్స్ పిచ్చి అని నింద వేస్తారు. లేధా వాడికి డబ్బు పిచ్చి అని నింద వేస్తారు అని భయం. అందుకే వాత్సాయనుని కామశాస్త్రం నిజానికి మనిషి వ్యక్తిత్వం గురించి జీవితం గురించి కూడా చెప్పింది కానీ అధి చదవడం నిషేధం స్థాయిలో అపవాదు పడింధి. అలాగే కౌటిల్యుని అర్థశాస్త్రంలో కేవలం డబ్బు ఒక్కటే కాధు మనిషి జీవితం కూడా ఉంది.

ప్రస్తుతం డబ్బు గురించి చెప్పే గ్రంథాలు ప్రధాన సాహిత్యంలో ఒక భాగంగా గుర్తించబడటం లేదు. ఒక రావిశాస్త్రి నవలను ఒక బుచ్చి బాబు నవలను ఒక శ్రీశ్రీ కవిత్వంను ఒక సాక్షి వ్యాసాలను చదవమని చెప్పినట్టు ఈ సాహిత్యంను చదవమని చెప్పము. కానీ అవి చదివిన వారికి కలిగే రసస్పందన చైతన్యం, ఇవి కలిగితే కూడా కలుగుతుంది. జీవితం కొత్తగా స్పష్టంగా ఉంటుంది. సాహిత్యంలో ఇవి ప్రఖ్యాతం కాకపోయినా సమాజంలో మార్కెట్ ప్రపంచంలో, వీటికి ఎంతో జనాదరణ ప్రఖ్యాతి ఉన్నాయి.

అసలు ఇలాంటి సాహిత్యం ఎక్కువగా రాకపోవడానికి, వచ్చే కొద్ధిపాటి సాహిత్యంలో ఎక్కువ ప్రయోగాలు చేయక పోవడానికి కూడా ఒక రకంగా ఆయా సాహిత్య ధోరణులు రావడానికి కారణం అయిన ఒక ఆధిపత్య వర్గం దీనికి కూడా కారణం కావచ్చు. ఉదాహరణకు బ్రాహ్మణులు తప్ప ఇతరులు వేదం చదువరాదనే నిషేధం సామాన్యులను అక్షరాస్యులు కాకుండా కొన్ని వేల సంవత్సరాలు ఆపింది. అలాగే అధికశాతం ప్రజలు సంపన్నులు అయితే మనకు నష్టం అనే ఒక నిరాధార భయం దీనిని ప్రతిఘటించ డానికి కారణం అయింది. ఆధిపత్యవర్గం తమను పొగిడే తమకు క్రింది బలహీన వర్గం శ్రమచేసి పెట్టే సాహిత్యంనే ప్రోత్సహించింది. అలా కాకుండా క్రింది బలహీన వర్గం కూడా బాగుపడే జ్ఞానం ఇచ్చే సాహిత్యం రాలేదు. (ఇది మరింత విస్తారంగా కారణాలతో మరో వ్యాసం రాస్తాను ఇక్కడ వివరించడం కుదరదు).

**ముగింపు:** మనం చేయవలసిందల్లా ఆర్థికవాద సాహిత్య పుస్తకాలను చదవమని చెప్పాలి వాటిలోని అంశాలను విస్తృత చర్చలోకి తేవాలి. వాటిలో సృజన ప్రయోగాల విభిన్నతలకు అవకాశం ఇవ్వాలి. అందుకు సమకాలీన కవులు/రచయితలకు తగిన సైద్ధాంతిక బలం సరుకు తయారు చేయాలి. సాహిత్య అంశాలలో ఆర్థికవాదం అనే విభాగాన్ని గుర్తించాలి, సాహిత్య ప్రచారంలో, బోధనలో, చర్చలలో ప్రస్తావించాలి. విద్యార్థుల దశలోఈ పుస్తకాలు చదివితే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అయితే ఈ వ్యాసంలో ఆర్థికవాద సాహిత్యంను స్థాపించడం మాత్రమే చేశాను. కేవలం దానికే ఈ వ్యాస నిడివి ముగిసింది. మరో వ్యాసంలో ఆ సాహిత్యంను విశ్లేషించడం చేస్తాను.

**ఉపయుక్త గ్రంథాలు:**

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

# సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 37-38

1. ఒగ్ మాండినో అనువాదం: మద్దూరి రాజ్యశ్రీ- ప్రపంచంలో గొప్ప విక్రయ దారుడు, 2016 జైకో, హైదరబాద్ (ISBN978-81-8495-411-1)

2. జిమ్ స్టోవెల్ (అనువాదం: ఆర్. శాంతా సుందరి)-అత్యుత్తమమైనకానుక, 2015, మంజుల్,హైదరబాద్ (ISBN978-81-8322-333-1)

3. నెపోలియన్ హిల్ అనువాదం: పి.గీత- ఆలోచించండి ఐశ్వర్య వంతులు కండి, 2017, మంజుల్, హైదరబాద్ (ISBN978-81-8322-285-3)

4. మనీగురు రాజశేఖర్-మనీ మూలసూత్రాలు,2019, గురుకూల్, హైదరబాద్.(ISBN978-93-88435-33-8)

5. మెహ్రాబ్ ఇరానీ (అనువాదం: వేమూరి రామాంజనీ కుమారి) -విచిత్ర ధన తీర్థయాత్ర, 2016 జైకో, హైదరబాద్. (ISBN978-81-8495-829-4)

6..రాబర్ట్ కియోసాకి (అనువాదం: ఆర్. శాంతా సుందరి)-రిచ్ డాడ్ పూర్ డాడ్, 2014, మజుల్, హైదరబాద్. (ISBN978-81-8322-119-1)

7. డా. వంగా రాజేంద్ర ప్రసాద్ -మనీపర్సు 2014, శారదా బుక్స్, ఖమ్మం.

8. సురేశ్ పద్మనాభన్-ఐ లవ్ మనీ, 2015, ఎమెస్కో, హైదరబాద్(ISBN 978-93-82203-72-8)